

నిర్మల్‌లో ఇటీవలే ప్రారంభమైన ప్రభుత్వ మెడికల్ కాలేజీ


జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టీ-డయాగ్నస్టిక్ హబ్


జిల్లా కేంద్రంలో నిర్మించిన మైనారిటీ ఎడ్యుకేషన్ హబ్


జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం


జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

# నిర్మల్ రోల్‌మోడల్

- అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్న జిల్లా..
- గ్రామాలు, పట్టణాల ప్రగతికి భారీగా నిధులు

నిర్మల్ ప్రగతిపథంలో దూసుకెళ్తూ ఇతర జిల్లాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేయించింది. జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో రూ.56 కోట్లతో సమీకృత కలెక్టరేట్ నిర్మించారు. జిల్లాలో 240 పంచాయతీలు ఉండగా.. కొత్తగా 156 జీపీలు ఏర్పాటు చేశారు. అలాగే 18 మండలాలు ఉండగా, అదనంగా మరో ఐదు మండలాలు ఏర్పడ్డాయి. తాజాగా మరో నాలుగు మండలాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించారు. మిషన్ కాకతీయ ద్వారా 429 చెరువులను పునరుద్ధరించి, దాదాపు 54,541 ఎకరాల అదనపు ఆయకట్టు పెరిగింది. చెక్ డ్యాంలు, ఎత్తిపోతల పథకాలు, సాగు నీటి కాలువల మరమ్మతు కారణంగా 1.10 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగింది. పెరిగిన సాగు విస్తీర్ణంతో 2.23 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి పెరిగింది. రూ.42 కోట్లతో గోదాముల నిర్మాణం చేపట్టింది. రూ.597.62 కోట్ల అంచనాతో ప్రారంభించిన సదర్మాట్ బ్యారేజీ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే మామడ, ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ రైతులకు పుష్కలంగా సాగు నీరందే అవకాశం ఉన్నది. లోకేశ్వరం మండలంలోని పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రూ.59 కోట్లు కేటాయించింది. కడెం మండలం లక్ష్మీపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.41 కోట్లు కేటాయించింది. ఇదిలా ఉంటే మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్, ప్రధాన పట్టణాలతోపాటు 692 గ్రామాల ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నారు.

- నిర్మల్, నవంబర్ 29(నమస్తే తెలంగాణ)




మిషన్ భగీరథ ట్యాంకు


కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా రూపుదిద్దుకున్న ప్రభుత్వ పాఠశాల తరగతి గది

మన ఊరు- మన బడి కార్యక్రమంతో మారిన పాఠశాల రూపురేఖలు





జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు


సీసీ రోడ్లు, పచ్చదనంతో అందంగా కనిపిస్తున్న పల్లె


ఆసుపత్రిలో కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్